జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 1 | మార్చి | 2025 ◆ పేజీలు : 5

## అభివృద్ధి పనులకు అండగా ఉండండి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతులు అందించిన ఎమ్మెల్యే జారే**

**రాజధానిలో ఎమ్మెల్యే జారే బిజీబిజీ**



*అశ్వారావు పేట, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:*

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా అవసరాల కోసం పలు అభివృద్ధి పనులు అత్యవసరమని వాటికి అవసరమైన నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ పరంగా అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విన్నవించారు. పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అశ్వారావు పేట నియోజకవర్గాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్రప్రభుత్వం జీవో జారీ చేసిందని, అందుకు ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా 2 లో...



2 లో..

# సింగరేణి కార్మికుల్లో...
# భయాందోళనలు

- జెకె5 ఓసి బంద్
- బొగ్గు నిక్షేపాలు లేనందునే ఏప్రిల్ 1 నుంచి గని మూసివేత
- ప్రశ్నార్ధకంగా 213 మంది కార్మికుల భవితవ్యం
- కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేస్తారా ఇక్కడే సర్దుబాటు చేస్తారా..?
- గని మూసివేతతో బొగ్గుట్ట భవిష్యత్తు ప్రశ్నార్ధకమేనా..?
- నూతన గని ప్రారంభంపై స్పష్టత లేని పరిస్థితి

బొగ్గుకు పుట్టినిల్లైన ఇల్లందులోని ఏకైక ఉపరితల గని ఏప్రిల్ 1వ తేదీ నుంచి బంద్ కానున్నది. దేశంలోని మొట్టమొదటిసారిగా బొగ్గు నిక్షేపాలు వెలికి తీసి వెలుగులు నింపుతున్న ఇల్లందులో సింగరేణి గనులు కనుమరుగు కానున్నాయి. ఇప్పటికే పురాతన 21 ఇంక్లైన్ గని గత ఏడాది మూసి వేయబడ్డది. ఇల్లందులో ఉన్న ఒక్కగానక జెకె5 ఓసి సైతం మార్చి 31 తో కాలపరిమితి ముగిసిపోనుంది. గని మూసివేతతో గనిలో పనిచేస్తున్న 213 మంది కార్మికుల పరిస్థితి ఏమిటి అనేది అగమ్య గోచరంగా మారింది.

◆ ఇల్లెందు, ప్రజాజ్యోతి

## కరాటే డబ్బులకు కక్కుర్తి

**శిక్షకురాలు వద్ద రూ 20 వేలు డిమాండ్ చేసిన పాఠశాల హెచ్ఎం**

**ఏసీపీకి పట్టుబడ్డ పాఠశాల హెచ్ఎం రవీందర్**

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి:*

పాఠశాలలో విద్యార్థులకు విద్యాభివృద్ధిని నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు వక్రబుద్ధిని ప్రదర్శించాడు. ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కరాటే శిక్షణకు ఆయా పాఠశాలకు మంజూరు చేసిన డబ్బులకు కక్కుర్తి పడ్డ ఉపాధ్యాయుడు కరాటే శిక్షణ ఇస్తున్న శిక్షకురాలు వద్ద రూ. 20వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసి రెడ్‌హ్యాండ్‌గా ఏసీబీకి పట్టుబడ్డ వైనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ

మిగతా 2 లో...




## ఆత్మస్థైర్యం నింపేందుకు...
## సీఎండి ముందడుగు..

2 లో..

- టన్నెల్ లో చిక్కుకున్న వారికి రెస్క్యూ టీమ్ తో సహాయక చర్యలు
- అత్యాధునిక గ్యాస్ కట్టర్స్ ను వినియోగిస్తున్న సింగరేణి రెస్క్యూ బృందాలు
- ఈ సాహసోపేత్తమైన చర్యలకు అభినందనలు తెలిపిన సంస్థ చైర్మన్





ప్రజాజ్యోతి



# అభివృద్ధి పనులకు అండగా ఉండండి





(మొదటి పేజీ తరువాయి... )

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపానన్నారు. మున్సిపల్ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించి, నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజా అవసరార్థం అందుబాటులో ఉంచేందుకు కృషిచెయ్యాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించానన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ఐటీ కార్యాలయంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్యే జారే సహచర ఏమ్ఎల్ఏ, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశ్వారావు పేట నియోజకవర్గంలో ఎక్కువగా గిరిజన రైతులు ఉన్నారని వారు ఉద్యాన పంటల వైపు మొగ్గుచూపుతో ఆదాయం పొందేందుకు ప్రభుత్వ సహకారం అవసరమని తెలిపానన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులు ఆర్థికంగా నిలబడేందుకు, ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## కరాటే డబ్బులకు కక్కుర్తి

(మొదటి పేజీ తరువాయి... )

కూలి లైన్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ఎం తాటి రవీందర్ 20వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీకి పట్టుబడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆడపిల్లల ఆత్మరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన పాఠశాలలో చదివే బాలికల కోసం ఉచిత కరాటే శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగానే బాలికలకు శిక్షణ ఇచ్చే కరాటే మాస్టర్లకు 72 రోజుల వ్యవధికి రూ 30వేలు మంజూరు చేసింది. నెలకి 10వేలు చొప్పున 3 నెలలకు గాను రూ.30వేలు మంజూరు చేసింది. మంజూరు చేసిన రూ. 30 వేలకు గాను అందులో రూ 20వేలు తనకి ఇవ్వాలని పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్ కరాటే శిక్షకురాలు వద్ద డిమాండ్ చేశారు. దీంతో పాఠశాల హెచ్ఎం వేధింపులు తట్టుకోలేక కరాటే శిక్షకురాలు ఏసీబీ ని ఆశ్రయించింది. అనుకున్న పదకం ప్రకారమే 20, వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. దీంతో పాఠశాల హెచ్ఎం రవీందర్ ను అదుపులోకి తీసుకొని ఏసీబీ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి వై .రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు గానీ మరో ఇతర వ్యక్తులు గాని అవినీతికి పాల్పడితే సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలని కోరారు. ఎవరైనా లబ్ధిదారుల నుండి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమాజం జరుగుతున్న అవినీతిని అరికట్టడంలో ఎసిబి నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని తెలిపారు. పాఠాలు చెప్పే పంతులు కరాటే డబ్బులకు కక్కుర్తి పడి ఏసీబీకి పట్టుపడటం ఏంటని ఉపాధ్యాయ వర్గంలో కలవరం మొదలైంది.

# సింగరేణి కార్మికుల్లో భయాందోళనలు

**ఇల్లెందు, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** బొగ్గుకు పుట్టినిల్లైన ఇల్లందులోని ఏకైక ఉపరితల గని ఏప్రిల్ 1వ తేదీ నుంచి బంద్ కానున్నది. దేశంలోని మొట్టమొదటిసారిగా బొగ్గు నిక్షేపాలు వెలికి తీసి వెలుగులు నింపుతున్న ఇల్లందులో సింగరేణి గనులు కనుమరుగు కానున్నాయి. ఇప్పటికే పురాతన 21 ఇంక్లైన్ గని గత ఏడాది మూసి వేయబడ్డది. ఇల్లందులో ఉన్న ఒక్కగానక జెకె5 ఓసి సైతం మార్చి 31 తో కాలపరిమితి ముగిసిపోనుంది. గని మూసివేతతో గనిలో పని చేస్తున్న 213 మంది కార్మికుల పరిస్థితి ఏమిటి అనేది అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే కార్మికులను ఇతర ఏరియాలకు లేదా కేఓసికి బదిలీ చేసేందుకు యాజమాన్యం సిద్ధమైనట్లు పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఈ విషయమే కార్మిక సంఘాలు సైతం కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీలు చేయవద్దని ఏరియాలోనే సర్దుబాటు చేయాలని అధికారులకు వినతి పత్రం సైతం అందించడం గమనార్హం. కానీ కొంత మంది కార్మికులను ఏరియాలో సర్దుబాటు చేయడం కష్టమేనని యాజమాన్యం పేర్కొంటున్నట్లు సమాచారం. ఏరియాలోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సైతం తమ యూనియన్ కార్మికులను ఇల్లందులోని విధులు నిర్వహించేలా గట్టిగా పైరవీలు సైతం చేస్తున్నట్లు తెలుస్తుంది. జెకె5 ఓసి మూసివేస్తే ఇల్లందులో గనులు పూర్తిగా కనుమరుగు కానున్నాయి.

### బొగ్గుట భవిష్యత్తు ప్రశ్నార్థకమేనా..?

దేశానికే వెలుగులు నింపిన బొగ్గుటలో గనులు లేకుండా పోతున్నాయి. జెకె 5 ఓసి బంద్ అవుతుండడంతో ఇల్లందులో ఉన్న ఒక్కగానొక్క గని మూతపడుతుండడం కొత్త గనులపై ఎటువంటి ఆశలు లేకపోవడం బొగ్గుట ప్రజలను కలవరానికి గురిచేస్తుంది. ఒకనాడు సింగరేణి కార్మికులతో కళకళలాడిన బొగ్గుట ఇప్పుడు గనులు మూతపడుతుండడంతో వెలవెల పోతుందని చెప్పొచ్చు.

### నూతన గని ప్రారంభం ఎప్పుడో..

జెకె 5 ఓసి మూతపడకముందే నూతన గని ప్రారంభమవుతుందని ప్రజలు కార్మికులు అనుకున్నారు. కానీ పూసపల్లి నూతన గని ప్రారంభం కాకముందే ఒక్క గని మూతపడుతుండడంతో ఇల్లందు భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారనుంది. నూతన గనికి అన్ని అనుమతులు వచ్చాయని గని ప్రారంభించడమే తరువాయి అని మొన్నటి వరకు పేర్కొన్న యాజమాన్యం ఇప్పటికీ గని ప్రారంభంపై ఎటువంటి స్పష్టతను ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని కార్మికులు, కార్మిక సంఘ నాయకులు పేర్కొంటున్నారు. నూతన గని ప్రారంభమై ఉన్నట్లయితే జెకె 5 ఓసి కార్మికులను అందులో సర్దుబాటయ్యే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం కార్మికులను ఆందోళనకు గురి చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఇల్లందు ఏరియా కార్మికులు జెకె 5 ఓసి ప్రారంభం నుంచి గనిని లక్ష్యసాధనలో అగ్రగామిగా ఉంచుతూ వస్తున్నారు. నేడు ఆ గని మూతపడుతుండడంతో కార్మికుల భవిష్యత్తు సైతం ప్రశ్నార్ధకంగా మారిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా బొగ్గుట భవిష్యత్తుపై యాజమాన్యం స్పందించి త్వరితగతిన నూతన పూసపల్లి ఓసిని ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో ఇల్లందు మనుగడ పూర్తిస్థాయిలో కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు.

### ఏప్రిల్ 1 నుంచి జెకే ఓసి బంద్: జిఎం . వీసం కృష్ణయ్య

ఇల్లెందులోని జెకె 5 ఓసి ఏప్రిల్ 1వ తేదీ నుంచి బంద్ కానుంది. గనిలో బొగ్గునిక్షేపాలు పూర్తిగా అయిపోయినందునే గనిని మూసివేస్తున్నాము. 2023లోనే బంద్ కావాల్సిన జెకె 5 ఓసిని ఇప్పటివరకు కొనసాగించడం జరిగింది.




# ఆత్మస్థైర్యం నింపేందుకు సిఎండి ముందడుగు


**టన్నెల్ లో చిక్కుకున్న వారికి రెస్క్యూ టీమ్ తో సహాయక చర్యలు**

**అత్యాధునిక గ్యాస్ కట్టర్స్ ను వినియోగిస్తున్న సింగరేణి రెస్క్యూ బృందాలు**

**ఈ సాహసోపేత్తమైన చర్యలకు అభినందనలు తెలిపిన సంస్థ చైర్మన్**



**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ ఎల్ బిసి ) టన్నెల్ లో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు జరుగుతున్న సహాయక చర్యల్లో భాగంగా రెస్క్యూ టీమ్ కు ఆత్మస్థైర్యం నింపేందుకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ముందడుగు వేశారు. గత వారం రోజులుగా ఈ టన్నెల్ లో రెస్క్యూ టీమ్ తో సహాయక చర్యలు జరుగుతున్న విషయం విధితమే. ఇందులో భాగంగా సింగరేణి నుండి సుమారు 150 మంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. రేయింభవళ్లు శ్రమిస్తూ తమవంతు బాధ్యతను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆ టన్నెల్ ను సందర్శించడానికి వెళ్లిన సింగరేణి సిఎండి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సహాయక బృందం చేపడుతున్న చర్యలను చూసి ఆయన అభినందనలు తెలిపారు. స్వరంగ లోతుల్లో ఈ సిబ్బంది వెళ్తున్న దృశ్యాన్ని అక్కడే ఉండి నిశితంగా గమనించారు. రెస్క్యూ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని, మనోధైర్యాన్ని పెంచేందుకు ఆయన మరో అడుగు ముందుకు వేశారు. ఆ రెస్క్యూ బృందంతో కలిసి లోకో రైలు మార్గంలో స్వరంగంలోకి వెళ్లారు. సింగరేణి సిఎండి చేపట్టిన ఈ సహాసోపేతమైన చర్యకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యాస్ కటింగ్ పనులను ఆయన దగ్గరగా ఉండి పర్యవేక్షించారు. ట్రాకు పునరుద్ధరణ జరగాలంటే దానిపై కూలిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బి.ఎం) భాగాలను తొలగించాల్సి ఉంటుంది. ఈ పనిలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది తమ వద్ద గల అత్యాధునిక గ్యాస్ కటింగ్ యంత్రాల ద్వారా ఇనుప పైపులను, గడ్డర్లను కత్తిరిస్తూ వేరు పరుస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కోసం ఈ ట్రాక్ పునరుద్ధరణ అత్యవసరం కనుక దీనిపై సింగరేణి రెస్క్యూ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో ట్రాక్ మీద పేరుకుని ఉన్న బురద మట్టిని కూడా రెస్క్యూ బృందాలు తొలగిస్తున్నాయి. మొత్తం 250 మంది సింగరేణి రెస్క్యూ సభ్యులు 24 గంటలు ఈ పనిలో పాల్గొనేందుకు వీరిని నాలుగు షిఫ్టులకు తగిన విధంగా విభజించడం జరిగింది. రక్షణసూత్రాలు పాటిస్తూ ఇచ్చిన పనిని సమర్థంగా పూర్తి చేయాలని సంస్థ చైర్మన్ రెస్క్యూ సిబ్బందికి సూచించారు. ఇదిలా ఉండగా ఎన్జీఆర్ఐ బృందాలు వారు ప్రమాదస్థలానికి చేరుకోవడానికి భూమి తొలిచే యంత్రాల (గ్రౌండ్ పెనట్రేటింగ్ ఇన్స్ట్రుమెంట్స్) ద్వారా ఐదు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ ప్రదేశాలలో తవ్వకాన్ని సమర్థంగా నిర్వహించడం కోసం ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి బృందాలకు పనులు పురమాయించారు. దీనిలో సింగరేణి రెస్క్యూ బృందాలు అలుపెరగకుండా సమర్థంగా ముందుకు సాగుతున్నాయి. శుక్రవారం ప్రారంభమైన ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణలో సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ తోపాటు జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలుపెరగకుండా, అంకితభావంతో రెస్క్యూ సేవలందిస్తున్న సిబ్బందిని చైర్మన్ అభినందించారు. ఇచ్చిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**కొత్తగూడెం, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

స్థానిక భజనమందిర్ రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సీ.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి యస్.న్మూర్తి మాట్లాడుతూ విజ్ఞానస్త్రంలో డా. సీ.వి రామన్ చేసిన ఆవిష్కరణలు గూర్చి విద్యార్థులకు వివరించారు. రామన్ ఎఫెక్ట్ , కాంతి విక్షేపణ గూర్చి తెలిపి ఆయనకు బౌతికాశాస్త్రంలో నొబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. అనంతరం పాఠశాల ఏ.జీ.ఎం జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యని నూతన అవిష్కరణాలు చేసే విధంగా అభ్యసించాలని కోరారు. పాఠశాల కోఆర్డినేటర్ వెంకట్ మాట్లాడుతూ విజ్ఞానరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయని, రేపటి ప్రపంచానికి అవసరాలు మారుతున్నాయని, మన అవిష్కరణాలు రేపటి అవసరాలకు అనుగుణంగా ఉండాలని అభిలాషించారు. ఈ సందర్భాగం జరిగిన సైన్స్ ఎక్స్పో లో విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించారు. కాలుష్య నియంత్రణ యంత్రం, నీటి సూదికరణ నమూనాలు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నమూనా మొదలగు ప్రాజెక్టులు చూపరులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రామకృష్ణ, ఇంఛార్జీలు హరికృష్ణ, స్రవంతి , విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణమే కొండలరావుకు ఇచ్చే ఘన నివాళి

## – సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొండలరావు 7వ వర్ధంతి



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

క్షేత్రస్థాయిలో సిపిఎం పార్టీని నిర్మించడమే అమరజీవి ఐతంరాజు కొండలరావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అన్నారు. ముందుగా కొండలరావు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అమరజీవి కొండలరావు 7వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండలరావు పార్టీ ఉమ్మడి భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ఆఫీస్ కార్యదర్శిగా పనిచేస్తూ నిత్యం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారిని అన్నారు. వృత్తిదారుల సమస్యలపై జిల్లా వ్యాప్తంగా వృత్తిదారులను కదిలించి పోరాటాలు నిర్వహించారని అన్నారు. భద్రాచలం పట్టణంలో 8వ వార్డు పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ, మనుబోతుల చెరువు, సుందరయ్య కాలనీ, ఆదర్శనగర్ కాలనీ ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ పార్టీ పట్టణ కమిటీ సభ్యునిగా ఎదిగారని గుర్తు చేశారు. తలలో నాలికలా ప్రజలతో మమేకమై పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్, అజయ్ కుమార్, డి రాఘవయ్య, కోలగాని రమేష్, శాఖ కార్యదర్శిలు డి రామకృష్ణ, ఏ.లక్ష్మణ్, సీనియర్ నాయకుడు రాజలింగం స్థానిక నాయకులు చిట్టెమ్మ ,బాయమ్మ, నాగమ్మ ,నక్క కమల, బంటు రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బహుజన వాదానిదే

## – బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**


బహుజన రాజ్యాధికారం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని, భవిష్యత్తు బహుజన వాదానిదే అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీకి మద్దతుగా నిలవాల్సిన తరుణం ఆసన్నమైందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. శుక్రవారం భద్రాచల పట్టణ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తలకు సమీక్ష సమావేశనికి ముఖ్య అతిథిగా హాజరైన అయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ, మహిళలు ఆధిపత్య కులాల్లోని పేదలు ఒకే తాటిపై కి వచ్చి బహుజన్ సమాజ్ పార్టీకి మద్దతుగా నిలవాల్సిన తరుణం వచ్చిందని ఆ దిశగా బహుజన సమాజ్ పార్టీ ద్వారా రాజకీయ అధికారంలో జనాభా దామాషా ప్రకారం వారి వాటా పొందేందుకు పెద్ద ఎత్తున బహుజన సమాజ్ పార్టీలో చేరవలసిన సమయం ఆసన్నమైందన్నారు. భద్రాచల నియోజకవర్గంలో రోజురోజుకి పార్టీ బలపడుతుందని బహుజన వాదం వ్యాప్తి అవుతుందని అన్నారు. భద్రాచల నియోజకవర్గస్థాయిలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న పాలక ప్రభుత్వాలు ఏమాత్రం సోయి లేకుండా వ్యవహరిస్తున్నాయని రానున్న ఎన్నికల్లో బహుజనులంతా ఏకమై వారికి బుద్ధి చెప్పాలని బహుజన జెండా ని ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కేశపాక కృష్ణ , పాకా వెంకటేశ్వర్లు, పీకా మల్లికార్జున్ రావు , మడకం ప్రసాదు, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కొండ చరణ్, భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, భద్రాచలం నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ, చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్, చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నాం మోహన్, దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షులు జక్క వెంకటేష్, చర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్, చర్ల మండల కోశాధికారి పంబీ కుమారి, పార్టీ నాయకులు గొల్లమందల పెంటయ్య పాల్గొన్నారు.

# త్రివేణి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ పార్టీ

## విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యం చైర్మన్ కోడూరి సత్యనారాయణ

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్ నందు ఉన్న త్రివేణి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్ వెల్ పార్టీ ఘనంగా జరిగింది. కళాశాల చైర్మన్ కోడూరి సత్యనారాయణ, కరస్పాండెంట్ ఉషారాణి మాట్లాడుతూ త్రివేణి కళాశాల విద్యతో పాటు క్రమశిక్షణకూ సమ ప్రాధాన్యత ఇస్తుంది. అత్యుత్తమ వసతులు కల్పిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి మార్గదర్శకం చేస్తున్నాం. వారి విజయానికి నిత్యం కృషి చేస్తున్నాం. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాం అని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ తమ్మళ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఉత్తమ విజయాలు సాధించడంతో పాటు, విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడం మా ప్రధాన లక్ష్యం. క్రమశిక్షణతో పాటు, సమాజంలోని మార్పులను అర్థం చేసుకుని, భవిష్యత్తుకు సిద్ధమయ్యేలా వారిని తీర్చిదిద్దుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .



# బాల్యం నిండా భక్తి భావం

## మదినిండా శంభో శంకర, అబ్బురపరిచిన చిన్నారి వేషధారణ







**సుజాతనగర్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

చిన్నారి వయసు చూస్తే రెండు సంవత్సరాలు వచ్చిరాని మాటలతో బుడిబుడి అడుగులతో తన పసి బాల్యం నిండా భక్తి భావం నింపుకొని విచిత్ర వేషధారణతో ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. మహాశివరాత్రి ఉత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం సీతంపేట బంజర గ్రామానికి చెందిన తన తల్లిదండ్రులైన ధారావతు ఆమని గణేశుల తన రెండేళ్ల పసిపాప ధారావతు ధామని శివుని వేషాధారాన్ని అలంకరించి శంభో శంకర శివ శివ శంకర అంటూ తనలోని భక్తి భావాన్ని చాటుకుంది. తాను ధరించిన శివరూపంతో తనకు వచ్చి రాని మాటలతో భక్తులకు దీవెనలు అందించడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యాన్ని కలిగించింది. చిన్నతనములోని శివుని వేషాధారణతో ఆకట్టుకున్న ఆ చిన్నారిని పెద్దలందరూ వారి వారి నిండైన మనసుతో ఆశీర్వదించారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని స్థానిక కెసిఆర్ కాలనీలో ఉన్న టీటీడబ్ల్యుఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలనందు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు టీ.నరేందర్, వార్డెన్ గూగులోత్ మోహన్ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28 న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ప్రభావాన్ని కనుగొన్నారని, పారదర్శకంగా ఉన్న ఘన ద్రవ వాయు పదార్థాలు గుండా కాంతి ప్రసరించినప్పుడు అధిక స్వభావాన్ని మార్చుకుంటుందని రామన్ ఎఫెక్ట్ ద్వారా నిరూపించడంతో గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ జరుపుకుంటారని, బ్రిటిష్ ప్రభుత్వం 1929లో నైట్ హుడ్ బిరుదులతో రామన్ ని గౌరవించిందని, అతను అద్భుత ఆవిష్కరణకు రెండు సంవత్సరాల తర్వాత 1930లో నోబెల్ బహుమతి పొందారని, భౌతిక శాస్త్ర రంగంలో భారతదేశానికి ఇది మొదటి నోబెల్ బహుమతి అన్నారు. ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తిలో సివి రామన్ అగ్రగన్యుడని, వైజ్ఞానిక ఆవిష్కరణలో భారతీయులకు నోబెల్ రావటం గగనం అని, అలాంటిది సర్ సివి రామన్ ఆ గణ ప్రసాదించి సరికొత్త చరిత్రను లిఖించారని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణతో మెలుగుతూ, శాస్త్రాన్ని బట్టి విధానంతో కాకుండా మంచి అవగాహనతో, మంచి కృత్యాలతో మంచి ప్రయోగాలతో శాస్త్రబద్ధంగా అభ్యసించి విజ్ఞాన శాస్త్ర రంగంలో ప్రపంచ దేశాలు అన్నిటికన్నా మన భారతదేశంలో ముందు ఉంచాలని విద్యార్థులను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా బంధం శ్రీనివాసరావు

**దమ్మపేట, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ క్రమంలో సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘంలోని 94 మంది సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ నూతన కార్యవర్గ అధ్యక్షులు గా బంధం శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు గా యార్లగడ్డ సూరి, పానుగంటి రాంబాబుల ఎన్నిక జరిగిందని సంఘం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గౌడ సంక్షేమ సంఘం నాయకులు యార్లగడ్డ బాబు, యార్లగడ్డ ఈశ్వరరావు, పానుగంటి కృష్ణ, పానుగంటి సందీప్, నాయుడు బాబురావు, నాయుడు వీరస్వామి, వీరంకి రవి, భరద్వాజ రాంబాబు, పానుగంటి చిట్టిబాబు, వీరంకి సత్తిబాబు, గొల్లపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**ఇల్లందు, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

ఇల్లందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన వారికి వాసవి క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు బోనగిరి రవికిరణ్, కటకం సత్యేంద్ర కుమార్, నాగరాజు, వాసవి క్లబ్ ఆఫీసర్స్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం టైలర్స్ డే ను పురస్కరించుకొని ఇల్లందులోని ఫేమస్ టైలర్లను మహిళలలు నలుగురు, పురుషులను నలుగురికి స్థానిక మెయిన్ రోడ్డులో గల కటకం సెలక్షన్స్ నందు వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, జోన్ చైర్మన్ పుల్లూరు సతీష్, ఆర్య వైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరు నాగేశ్వరరావు, వాసవి క్లబ్ ఆఫీసర్స్ వ్యామసాని జనార్ధన్, జొన్నల ఉపేందర్, తాటిపల్లి సుబ్బారావు, కటకం పెద్ద సత్యనారాయణ, గౌరిశెట్టి కృష్ణ, జంగాల హరీష్, మామిడాల భాస్కర్, కటకం సుమన్, మహిళలు అర్వపల్లి విజయలక్ష్మి, పొద్దుటూరు మణి, కటకం అలేఖ్య, బోనగిరి కల్పన, పాబోలు స్వాతి, గౌరిశెట్టి లావణ్య, చారుగుండ్ల రాధిక, కటకం ప్రణవి, నాళ్ళ నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**దమ్మపేట, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలోని వైఎస్ ఆర్ విగ్రహం వద్ద టైలర్స్ డే వేడుకలు శుక్రవారం స్థానిక దర్జీల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్జీల సంఘం అధ్యక్షులు చవ్వా పోలారావ్ టైలరింగ్ మిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో సీనియర్ టైలర్ మురహరి నాగరాజు మాట్లాడుతూ దర్జీలందరూ ఐకమత్యం తో మెలిగి దర్జీల సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. దేశంలో రెడిమెడ్ వ్యవస్థ పెరగడం వల్ల సరియైన ఉపాధి లేక దర్జీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం దర్జీలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన దర్జీలకు సంక్షేమ ఫలాలను వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని నాగరాజు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో దర్జీల సంఘం సభ్యులు పానుగంటి పోలారావు, మల్లవెల్లి ప్రసాద్, షేక్ హనీఫ్, మారేశ్వరరావు, చవ్వా కొండయ్య, పురుషోత్తం, రూప శ్రీను, సుబ్బారావు, నరసింహారావు తధితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సైన్స్ డే

**టేకులపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి లో సైన్స్ డే నిర్వహించారు. అనంతరం విద్యార్ధులు తయారు చేసిన సైన్స్ మోడల్ లు ప్రదర్శించడం జరిగింది.. విద్యార్ధులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. వీటిలో ఉత్తమ వాటిని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్, సైన్స్ టీచర్స్ రంగారావు, పద్మావతి, పుష్పావతి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మార్గదర్శినిలో ఘనంగా జాతీయ సైన్స్ డే

### ఆలోచింపచేసిన విద్యార్థుల ప్రయోగాలు

**ఇల్లెందు, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

ఇల్లందు పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో జాతీయ సైన్స్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకుని విద్యార్థులు స్వయంగా వివిధ ప్రయోగాలను తయారు చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సైన్స్ పరిజ్ఞానాన్ని సైన్స్ డే ద్వారా ప్రయోగాల రూపంలో బయటికి వచ్చాయని పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణలు





అన్నారు. భవిష్యత్తు మొత్తం సైన్స్ పైనే ఆధారపడి ఉందని, తరగతి గదుల్లో విద్యార్థులు నేర్చుకున్న పాఠ్యాంశాలను ప్రయోగాత్మకంగా బయట పెట్టడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు రూపొందించిన 100కు పైగా ప్రయోగాలు ఎంతగానో ఆలోచింప చేసే విధంగా ఉన్నాయని తెలిపారు. సైన్స్ డే ను పురస్కరించుకొని సివి రామన్, ఐన్ స్టీన్, మేడం క్యూరీ, న్యూటన్ శాస్త్రవేత్తల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాస్మిన్, సాగరిక, పర్వీన్, రమాదేవి, రాధిక హరిత, రాము, అజిత్, శ్రీను, వీరన్న, ఓ.వెంకన్న, గోపి, రోజా, షాహిద తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకగా దాసుతండ రోడ్డు

### దుమ్ముతో ప్రజల ఇబ్బందులు
### పనులు ప్రారంభం అయి నెలలు దాటిన ఎక్కడివి అక్కడే
### అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు

**టేకులపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

దాసు తండ గ్రామం పంచాయతిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నాయి అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విస్తరణ పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా ఎక్కడి పనులు అక్కడే అన్న విధంగా ఉన్నాయి. దీంతో రోడ్డుపై వాహనాలు రాకపోకలు సాగించడంతో దుమ్ము, ధూళి తో వాహనదారులు, రోడ్డు పక్కన ఉన్న ఇళ్లలోకి గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుమ్ము రాకుండా రోడ్డుపై ట్యాంకర్లతో నీటిని పట్టించాలని కాంట్రాక్టర్ కు, అధికారులను ప్రజలు కోరినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆరోపిస్తున్నారు. మార్గం అది ఒక్కటే ఉండడంతో వాహనదారులు తప్పక ఆ



మార్గంలోనే రావాల్సి వస్తుంది. ఇబ్బందితో వచ్చిన ఆ రోడ్డు పై వచ్చే దుమ్ముతో ఇబ్బంది మాములుగా లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకోని కాంట్రాక్టర్ కు చెప్పి రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం

**టేకులపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని (సైన్స్ దినత్సవం) నిర్వహించారు. శుక్రవారం గ్రావిటీ ప్రీమియర్ పాఠశాల విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పాఠశాల వేదికగా నిలిచింది. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు రకరకాల సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను తయారు చేసి వాటి గురించి తోటి సహచర విద్యార్థులకు వివరించడం జరిగింది. అందులో ముఖ్యంగా చంద్రయాన్, వాల్కనో వాటర్ ప్యూరిఫికేషన్, విండ్ మిల్ , ఎల్ ఈడి టెలివిజన్ విద్యార్థులను బాగా ఆకర్షితులను చేశాయి వీటిలో మరికొన్ని మైక్రోస్కోప్, సెన్స్ ఆర్గాన్స్ ,సోలార్ సిస్టం, ఎర్త్ వేక్ ప్రయోగాలు తయారుచేసి తోటి సహచర విద్యార్థులకు పరిచయం చేయడం జరిగింది. అనంతరం పాఠశాల కరస్పాం



డెంట్ బోడాపునియా నాయక్ మాట్లాడుతూ.. ప్రయోగాలు తయారుచేసిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ భావితరాలకు ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి, ఉపాధ్యాయులు గంగా, స్వాతి, సంజు, భవాని, లలిత, సరస్వతి, సుశీల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తపాలా జీవిత భీమా చెక్కు అందజేత

**టేకులపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన మెడ రమేష్ అనారోగ్య కారణంగా మరణించిన వ్యక్తికి తపాలా జీవిత భీమా చెక్కు అందజేశారు. అతను బేతంపూడి గ్రామ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు సంవత్సరానికి 436/– పిఎంజేజేబివై (ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా) కట్టినాడు. మరణంతరం నామిని అయినా భార్య మెడ విజయ కు ఇన్స్పెక్టర్ అఫ్ పోస్ట్స్ ఇల్లందు చిన యాకయ్య 200000/–రెండు లక్షలు ల ప్రమాద భీమా మొత్తాన్ని అందజేసినారు. తపాలా శాఖ లో చాలా తక్కువ ప్రీమియం తో ఎక్కువ మొత్తం లో భీమా ఇన్సూరెన్సు, పొదుపు పథకాల గురించి ప్రజలకు వివరించారు. పోస్ట్ ఆఫీస్ లో అందుబాటులో ఉన్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బేతంపూడి బీపీఎం జి .శ్రీను, ఏబిపిఏం శరణ్య, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా కల్ప వృక్ష నరసింహ స్వామికి నవ కలశ అభిషేకం







**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** భద్రాచలం పట్టణంలోని కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్షనారసింహ సాలగ్రామ ఆశ్రమంలో శుక్రవారం మాఘా అమావాస్య సందర్భంగా కల్ప వృక్ష నరసింహ స్వామి వారికి నవ కలశ అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఉపాసకులు డాక్టర్ శ్రీమాన్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సుమారు 750 సంవత్సరాల క్రితం రంగాచార్యులు అనే వైష్ణవోత్తముడికి సాక్షాత్తు లక్ష్మి నరసింహ స్వామి వారు అనుగ్రహించిన దివ్య సాలగ్రామ ఆశ్రమం ఉన్నదని, స్వామి వారికి ముడుపులు కట్టి పూజలు చేయడం ఇక్కడ ఆనవాయితీ అని, ఇక్కడ తొమ్మిది ప్రదక్షిణలు చేస్తే నవ గ్రహ దోష బాధలు పోతాయని ప్రతీతి, అందుకే దేశ నలుమూలల నుండి స్వామివారిని భక్తులు దర్శిస్తుంటారు అని అన్నారు. ఈ ఆశ్రమం లో మరో విశేషం ఏమిటంటే ప్రతి అమావాస్యనాడు ఇక్కడ స్వామి వారికి విశేష నవ కలశ అభిషేకంతో పాటు శ్రీ మహాలక్ష్మి హోమం , సురభి హోమం శ్రీసుదర్శనహోమం , నారసింహ హోమం లాంటి విశేష పూజలు జరుగుతాయి అని, ఎక్కడా లేని విదంగా గోవుకి , గోవిందుడికి ఏకకాలం లో ప్రదక్షిణ ఇక్కడ విశేషం ఈ ఆశ్రమం లో ఉందని అన్నారు. సంతానం లేని వారు ఇక్కడ ముడుపు కట్టి అభిషేకతీర్థం, క్షీరాన్నప్రసాదం తీసుకుంటే కచ్చితంగా సంతానం కలుగుతుంది అని, విద్యా, ఉద్యోగం కొరకు ప్రతినిత్యం కొన్ని వందల మంది ముడుపులు కడుతు, స్వామివారికి ముడుపులు కట్టిన ఎంతోమంది విజయాన్ని పొందారని తెలిపారు. ప్రతి అమావాస్య రోజున నారసింహ రక్షకూడా ఇక్కడ కడతారని,కల్ప వృక్ష నరసింహ స్వామికి ముడుపు కడితే అనుకున్న పని జరగడంతో ప్రతినిత్యం జనసంద్రంగా ఈ ఆశ్రమం మారిందని కల్ప వృక్షణారసింహస్వామి ఆశ్రమ ఉపాసకులు కృష్ణచైతన్య తెలిపారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ లో జాతీయ సైన్స్

**పాల్వంచ్, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ):** పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'సైన్స్ ఎక్స్ పో' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,విద్యార్థినీ,విద్యార్థులు వారి వారి ప్రతిభనుపయోగించి అద్భుతమైన సైన్స్ ప్రాజెక్టులను రూపొందించారు. దాదాపుగా 100కుపైగా ప్రొడెక్టులు రూపొందిండం విశేషం,టెస్లా కాయిల్, పెండ్యూలమ్,హైడాలక్ బ్రేక్, వాటర్ లెవల్ ఇండికేటర్, రైర్ అలారమ్, బ్లడ్ గ్రూప్స్,మనకు అనారోగ్యం ఎందుకు కలుగుతుంది బ్లడ్ సర్క్యులేషన్ హ్యూమన్ హార్ట్, సిగరెట్ తాగడం వల్ల కలిగే హానీలు, వాటర్ ప్యూరిఫికేషన్,సబ్బు తయారీ విధానం,డెన్సిటీ ఎక్స్పరిమెంట్ విద్యుత్ తయారీ పెన్సిల్ ఉపయోగించి,అప్లికేషన్స్ ఆఫ్గనామిస్ట్, గ్రీడైమెక్షనల్ రకారాలు, మ్యాప్స్ పడిల్, పైధాగారస్ సిద్ధాంతం,చంద్రయాన్-3,ఎర్త్ క్వేక్ అలారం,ఎలక్ట్రానిక్టింగ్ మెషిన్,సోలార్ ఎనర్జి షవర్ స్టేషన్, థర్మల్ పవర్ స్టేషన్ తదితర వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ డిగ్రీ,పిజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. పద్మ, కెమిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.మాధవి విచ్చేసి విద్యార్థుల మొక్క ప్రాజెక్టులను చూసి అభినందించారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ్య,డీన్ మధు,సి ఇంచార్జ్ నాగబాబు,ప్రైమరీ ఇంచార్జ్ రేణుక, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాల్వంచ రాగిణి,గురూ లేడీస్ టైలర్స్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే

**పాల్వంచ, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ):** జేండాను ఆవిష్కరించిన అసోసియేషన్ అధ్యక్షుడు బాబు.పాల్వంచ రాగిణి లేడీస్ టైలర్స్,గురు లెడీస్ టైలర్స్ సంయుక్త ఆధ్వర్యంలో, ట్రైలర్స్ డే ను ఘనంగా జరుపుకంన్నారు,ఈ కార్యక్రమానికి పాల్వంచ ట్రైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు టైలర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు,టైలర్ మిషిన్ కనిపెట్టిన పితామహుడు ఎలియాస్ హోవే చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి,స్వీట్స్, మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎలియాస్ హోవే అనే వ్యక్తి టైలర్ మిషిన్ ను ఈ రోజు కనిపెట్టినందుకు గుర్తుగా ట్రైలర్స్ అందరు ట్రైలర్స్ డే ను జరుపుకుంటామని తెలిపారు,రాగిణి టైలర్స్ ముందు జరుపుకున్న కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ సైదాబి,కోశాధికారి రాగిణి లేడీస్ టైలర్ వెంకటేశ్వర్లు,గురు టైలర్ రాజేశ్వరి,స్రుజన,శ్రీదేవి టైలర్, రూపా టైలర్, జెంట్స్ టైలర్స్ పాల్గొన్నారు



## ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం ఆదుకోవాలి

### ప్రభుత్వ సహకారం అవసరం.. కూన శ్రీనివాస్ అధ్యక్షులు ఆదర్శ టైలరింగ్ వర్కర్స్ యూనియన్

**అశ్వారావు పేట, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** టైలర్ లు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం సహకరించి ఆర్థిక భరోసా కల్పించాలని ఆదర్శ టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం టైలరింగ్ డే సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ టైలర్స్ కు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కుటుంబాలను పోషించు కునేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎవరు ధరించిన వస్త్రమైన మనిషియొక్క హుందాతనాన్నితెలుపుతుందని అది టైలర్స్ వల్ల మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వం టైలర్స్ ను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పచ్చా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పాత్రుని అప్పారావు, కార్యదర్శి ఈదర సర్వేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొనాకళ్ళ శ్రీనివాస్, కోశాధికారి అధికార్ల నాగరాజు, సమ్మయ్య, వేముల భగవన్నారాయణ, షేక్ మౌలాలి ,ఆరేపల్లి సాంబశివరావు, చింతయ్య, తాడేపల్లి సిద్దు, నోముల సత్య ప్రసాద్, ఎస్.కె మైబూబి, గుర్రాల స్వప్న, దేగల సుజాత, శ్రీలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.




## 2 రోజులపాటు ప్రింటింగ్ ప్రెస్ లు బంద్

**ఇల్లందు, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** ముడి సరుకుల ధరలు , జిఎస్టి పెరిగినందున 2 రోజులపాటు ఫ్లెక్సీ, ప్రింటింగ్ ప్రెస్ లను నేటి నుంచి బంద్ చేస్తున్నట్లు ఇల్లెందు, కారేపల్లి అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాథ్, రాజేశ్వరరావులు తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ వినియోగదారులు గ్రహించి బంద్ కు సహకరించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందిం చి పెరిగిన ముడి సరుకు ధరలను తగ్గించాలని డిమాం డ్ చేశారు. ఈ సమావేశం లో సభ్యులు పాల్గొన్నారు.



## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు




**ఇల్లందు, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రామలింగేశ్వర రావు, మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముద్దసిర్ హుస్సేన్ లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల నడవడికల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పత్తి శ్రీనివాస్, డైరెక్టర్లు అప్పారావు, పి. హేమలత, కె.వెంకటస్వామి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్రంలో భారతీయ ధృవతార సి.వి.రామన్



**పాల్వంచ, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ):** స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించినారు,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి,సైన్స్ అధ్యాపకులు జి.స్వరూపరాణి,ఎస్.ప్రశాంతి మాట్లాడుతూ సి వి రామన్ భౌతిక శాస్త్రంలో చేసిన సేవలను కొనియాడారు, ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేమని,ఆసియా ఖండంలోనే తొలిసారి భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి పొంది, భారతీయ శాస్త్రవేత్తల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన సి వి రామన్ భారతీయుడు కావడం మనందరికి గర్వకారణం అని పేర్కొన్నారు,అనంతరం కరస్పాండెంట్ జి భాస్కరరావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఎవరూ చేయని సాహసాలను విజయవంతంగా చేసి అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార సి వి రామన్ అని పేర్కొన్నారు,అనంతరం సైన్స్ అధ్యాపకులను ఘనంగా సన్మానించినారు,విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు వారి యొక్క మేధో సంపత్తిని మరియు సృజనాత్మకతను కనబరిచినవి,ఈ కార్యక్రమంలో ఝాన్సీ,గీత,మహేశ్వరి,సత్య ప్రసాద్, స్వాతి,శ్వేత,లక్ష్మి,సుల్తానా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

### నిర్లక్ష్యానికి నిండు జీవితం బలి

**టేకులపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ దుర్మరణం చెందిన ఘటన మండలంలోని మద్రాస్ తండా లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం రైతు చేనులో మిర్చి ఏరివేత కూలీలను తీసుకువెళ్తున్న ట్రాక్టర్ పైనుంచి అకస్మాత్తుగా జారి ఇంజన్ పెద్ద టైర్ కింద పడి మద్రాస్ తండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మూతి ముక్తేష్ మరణించారు అని స్థానికులు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు జీవితం బలి కావడం కాకుండా, అతని కుటుంబం రోడ్డున పడిందని స్థానికులు అన్నారు

